# ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ చర్చలు
## అధికార నివేదిక

(పన్నెండవ సమావేశము : పదమూడవ రోజు)

గురువారము, 8 మార్చి, 1989.

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

ప్రశ్నలు—వ్రాతపూర్వక సమాధానములు

విశాఖపట్నం, హిందుస్తాన్ షిప్‌యార్డ్‌లో తయారైన పడవలపై అమ్మకపు పన్ను మినహాయింపు

111—

*10429—సర్వశ్రీ సి.హెచ్. జయరాంబాబు (గుంటూరు-2), ఎస్. సాంబయ్య (చిలకలూరిపేట), ఎ. ధర్మారావు (దుగ్గిరాల), మహమ్మద్ జాని (గుంటూరు-1) :— న్యాయ మరియు వాణిజ్య పన్నుల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) విశాఖపట్నం, హిందుస్తాన్ షిప్ యార్డ్‌లో తయారు చేసిన పడవలపై అమ్మకపుపన్ను విధించబడుతున్నదా ;

(ఆ) అమ్మకపు పన్ను మినహాయింపుకు విజ్ఞప్తులేమైనా అందినవా ?

న్యాయ, వాణిజ్య పన్నుల శాఖమంత్రి (శ్రీ సి. ఆనందరావు) :—

(అ) అవునండి

(ఆ) అవునండి:

శ్రీ సి.హెచ్. జయరాంబాబు :— హిందుస్తాన్ షిప్‌యార్డులో తయారు చేసిన పడవలు ఈ రాష్ట్రంలో అమ్మకం జరుగుతోంది, ఇతర రాష్ట్రాలలో కూడా అమ్ముతున్నారా ? సేల్స్‌టాక్స్ మినహాయిస్తున్నారా ? ఎన్ని మాన్యుఫాక్చర్ చేయగలుగుతున్నారు?

శ్రీ సి. ఆనందరావు :— హిందుస్తాన్ షిప్ యార్డుకు సంబంధించి మన రాష్ట్రంలోనే కాక, బొంబాయిలో మెజగాన్‌డాక్స్ షిప్స్ తయారు కాబడుతున్నాయి. కొచిన్ షిప్‌యార్డు ఎర్నాకుళంలో ఇ) మాన్యుఫ్యాక్చర్

*An asterisk before the name indicates confirmation by the Member.

చేయబడుతున్నాయి. గార్డెన్ రీచ్ షిప్ బిల్డింగ్ ఇంజనీరింగ్ వర్క్స్ కలకత్తాలో కూడా ఇవి మాన్యుఫ్యాక్చర్ కాబడుతున్నాయి. ప్రతిచోటా వీటిపైన సేల్స్ టాక్స్ ఆ యా రాష్ట్ర ప్రభుత్వాలు లెవీ చేయడం జరుగుతోంది. మెజగాన్ డాక్స్ బొంబాయిలో తయ్యారయ్యే షిప్స్ పై 10 శాతం సేల్స్ టాక్స్ 1.21 శాతం అడిషనల్ టాక్స్ 1.25 శాతం టర్నోవర్ టాక్స్ కలెక్టు చేయబడుతోంది. కొచిన్ షిప్ యార్డు, ఎర్నాకుళం, కేరళలో 15 శాతం సేల్స్ టాక్స్, కలెక్టు చేయబడుతోంది. అలాగే గార్డెన్ రీచ్ షిప్ బిల్డింగ్, కలకత్తాలో తయారయ్యే వాటి పైన 4 శాతం సేల్స్ టాక్స్, 1.5 శాతం అడిషనల్ టాక్స్ కలెక్టు చేయబడుతోంది. మన రాష్ట్రంలో తయారయిన వాటికి 5 శాతం సేల్ టాక్స్ 1.5 శాతం అడిషనల్ టాక్స్, 10 పర్సెంట్ ఆఫ్ ది టాక్స్ సర్ ఛార్జ్ ఈ విధంగా లెవీ చేయబడుతోంది, ఏ రాష్ట్రంలో కూడా సేల్స్ టాక్స్ నుంచీ ఈ షిప్‌లకు ఎక్జంప్షన్ లేదు.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్) :— ఆదాయం ఎంత ?

శ్రీ సి. ఆనంద రావు:— 1972–73 టు 1983–84 వరకూ ఎసెస్ చేసిన దాని ప్రకారం 9 కోట్ల, 7 లక్షల రూపాయలు సేల్స్‌టాక్స్ రావలసి ఉంది. 1984-85 లో ప్రొవిజనల్ ఎసెస్‌మెంట్ రూ. 1.5 కోట్లు వచ్చింది. అయితే వాళ్లు సేల్స్‌టాక్స్ ఎక్జెంప్షన్‌కు అప్పిలేట్ ట్రిబ్యునల్ నుంచీ స్టే తీసుకొన్నారు. 1985–86లో రూ.1.9 కోట్లు అసెస్మెంట్ చేయబడింది. ఐతే వాళ్ళు హైకోర్టులో రిట్ పిటిషన్ వేసి స్టే అడిగినప్పుడు సగం డబ్బు కట్టమని హైకోర్టు ఆదేశించడం జరిగింది. దానిని అనుసరించి వాళ్లు రు. 97,92,326.50 లు చెల్లించడం జరిగింది. అలాగే 1986–87 లో రు. 2.71 కోట్లు డిమాండ్ రెయిజ్ చేయబడింది. దానికి స్టే లేదు. కలెక్టు చేసే ప్రయత్నం చేసినప్పుడు వాళ్లు రు. 40 లక్షలు కట్టడం జరిగింది. 1987–88 లో రు. 6.10 కోట్లకు ప్రొవిజినల్ అసెస్‌మెంట్ చేయబడింది దానిలో రు. 3.05 కోట్లు వాళ్లు పే చేయడం జరిగింది. 1988-89 లో రు. 1.28 కోట్లకు ప్రొవిజన్ అసెస్‌మెంట్ ఆర్డర్ ఇవ్వబడింది.

శ్రీ ఏ. ధర్మారావు:—గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అండర్ టేకింగ్స్ తయారు చేసిన ఆర్టికల్స్‌మీద సేల్స్‌టాక్స్ వేస్తే డిస్కరేజ్ చేసినట్లు ఉంటుంది పబ్లిక్ అండర్ టేకింగ్స్‌ను. అందుచేత సేల్స్‌టాక్స్ మినహాయించే ప్రయత్నం చేస్తారా?

శ్రీ సి. ఆనందరావు:— పబ్లిక్ అండర్ టేకింగ్స్ అన్నీ కూడా కమర్షియల్ లైన్ క్రింద నడపబడుతున్నాయి. అసలు ఏ రాష్ట్రంలో కూడా సేల్స్‌టాక్స్ ఎక్జంప్షన్ లేదు. అంతే కాదు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దీనిలో తయారు చేసిన ఓ. ఎన్. జి. సి. సప్లయి చేసే వెజల్స్ పైన ఎక్సయిజు డ్యూటీ కూడా మినహాయింపు ఇవ్వడం లేదు. దాని తరువాత వారు ఇచ్చిన అప్పులపైన, డబ్బులు ఏదయితే వసూలు చేస్తున్నారో ఇంటరెస్టు రూపంలో గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఇచ్చిన దానిపైన కొన్నికోట్ల రూపాయలు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు

కట్టడం జరుగుతోంది. మనం సేల్స్‌టాక్స్ ఏదయితే లెవీ చేస్తున్నామో అది మొత్తం కాస్ట్‌లో చాలా తక్కువ ఉంది కనుక వాటిని ఎగ్జంప్ట్ చేసే ప్రశ్న ఇప్పటికి ఏమీ లేదు.

శ్రీ ఏ. ధర్మారావు :—ఎస్.టి.సి. ఎసెన్షియల్ కమొడిటీస్ కార్పొరేషన్ పైన ఇన్‌కంటాక్స్ వేయకుండా మనం గవర్నమెంటు ఆఫ్ ఇండియాను ఎగ్జంప్షన్ ఇవ్వమని అడుగుతున్నాము కదా. అలాగే వీటికి కూడా సేల్స్‌టాక్స్ నుంచీ ఎగ్జంప్షన్ ఇస్తే ఫెయిర్‌గా ఉంటుంది కదా?

శ్రీ సి. ఆనందరావు:—అసలు ఈ షిప్‌యార్డ్స్ తయారయిన తరువాత కొన్ని సంవత్సరాలు దీనికి కూడా ప్రాఫిట్ వచ్చింది. ఇప్పుడు గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారు ఇన్‌కంటాక్స్ కూడా దీనిపైన కలెక్టు చేసారు. కమర్షియల్ ఆర్గనయిజేషన్‌గా జరుగుతున్నది కనుక అన్ని టాక్సులు అందరికి చెల్లించవలసి ఉంటుంది. గవర్నమెంటు ఆఫ్ ఇండియాకికూడా చెల్లించవలసిన అవసరం ఉంది. మనం కూడా చెల్లిస్తున్నాము.

శ్రీ ఏ. ధర్మారావు :—మనం కలెక్టు చేసిన ఎస్.టి.లో గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు షేర్ లేదు.

శ్రీ సి. ఆనందరావు:—ఇన్‌కంటాక్స్‌లో షేర్ ఉంచడానికి, టాక్స్ కలెక్టు చేయడానికి సంబంధం ఏమి ఉంది ?

శ్రీ మహమ్మద్ జానీ:—ఈ ప్రశ్నలోనే అమ్మకం పన్ను మినహాయింపులు గురించి విజ్ఞప్తులు ఏమయినా ప్రభుత్వానికి అందినవా అన్న ప్రశ్న ఉంది. మంత్రిగారు అవును అన్నారు. వాటిని పరిశీలించారా? దాని వల్ల పరిశ్రమకు వచ్చే లాభం కాస్త గుర్తించారా? తద్వారా ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి ఆలోచిస్తున్నదా?

శ్రీ సి. ఆనందరావు:—రిప్రజెంటేషన్ ఒకటి 11–2–1989న హిందుస్థాన్ షిప్‌యార్డ్ వైపు నుంచీ అందింది. అలాగే లేబర్ యూనియన్ ద్వారా కూడా ఒక రిప్రజెంటేషన్ 23-6-1988న ఇవ్వడం జరిగింది. అయితే మన డిపార్టుమెంటు ద్వారా వీటిని మనం ఇవ్వడం సమంజసం కాదని అభిప్రాయం వెలిబుచ్చడం జరిగింది. ప్రభుత్వం కూడా వీటిని అన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఎగ్జంప్షన్ ఇచ్చే అవసరం లేదని భావిస్తున్నాము.

మిస్టర్ స్పీకర్ :—క్వశ్చన్ నెం. 112 (*10225) పోస్ట్‌పోన్డ్.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు):—ఒక చిన్న క్లారిఫికేషన్ సర్. ఇప్పుడు సెకండ్ క్వశ్చన్ పోస్టుపోన్ చేసారా? ఏమయినా చేయడానికి మీకు డిస్క్రిషనరీ పవర్ ఉందనుకోండి. అయితే మరలా దానిని అతి త్వరలో పోస్టు చేస్తారా?

Mr. Speaker :—Withdrawn.

Sri K. Bapiraju :—It is a very important question. Give us a chance.

Mr. Speaker :—You can ask the same question. Why do you want to press it now?

Sri K. Prabhakara Rao (Amalapuram):—Is it not the property of the House ?

Mr. Speaker :—No. I will read out the rule.

శ్రీ కె.పి. బాపిరాజు :—రూల్ వద్దు సార్.

మిస్టర్ స్పీకర్ :—అసెంబ్లిలో జరిగే ప్రతి విషయం రూల్ ప్రకారం, కాన్‌స్టిట్యూషన్ ప్రకారం జరగాలి. నియమనిబంధనల ప్రకారం జరగాలి. దానికి భిన్నంగా ఏదీ ఉండకూడదు.

Sri K. Prabhakara Rao :—You cannot be so rigid.

Mr. Speaker :—I will read out the rule 47. "A Member may by notice given at any time before the meeting for which his question has been placed on the list, withdraw his question with the consent of the Speaker or postpone it."

శ్రీ కె. ప్రభాకరరావు :—అది ఎజెండాలోకి వచ్చిన తరువాత వచ్చింది.

Mr. Speaker :—Any time before it comes under discussion. Please read out the rule.

Sri K. Prabhakara Rao :—Is it your discretion before it comes to us Sir?

Mr. Speaker :—You read it. I will read again.

Sri K. Bapiraju :—Do not mistake me Sir. తమరు రూల్ ప్రకారం అన్నారు. తమరి ఆరోగ్యం గురించి నిన్న ముఖ్యమంత్రి గారు ప్రతిపాదన చేసారు. అది ఏ రూల్ ప్రకారం మాట్లాడారు క్వశ్చన్ అవర్‌లో. ముందు చెప్పండి దయచేసి. హ్యూమానిటేరియన్ గ్రౌండ్స్‌లోనే కదా నిన్న వారు మాట్లాడింది.

Mr. Speaker :—No. Do you want me to violate the rules? I will use my discretion. Further argument does not arise. If you feel that there is some importance you will put some other Question and I will also consider it.

Mr. Speaker :—Q.No. 113 (*10495) postponed at the request of the Members.

హత్యలు, దోపిడిలు

114 —

*10125 — సర్వశ్రీ యు. నారాయణరావు (మునుగోడు), జి. యాదగిరి రెడ్డి (రామన్నపేట), సి. విఠల్ రెడ్డి, డి. చిన్న మల్లయ్య (ఇందుర్తి):— అంతరంగిక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) రాష్ట్రంలో 1-1-87 నుండి 30-6-88 వరకు (i) ఎన్ని హత్యలు, (ii) ఎన్ని దోపిడీలు నమోదైనవి;

(ఆ) గత సంవత్సరంతో పోల్చి చూచిన యెడల ఈ నేరములు తగ్గినవా లేక పెరిగినవా?

హోం శాఖ మంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి) :— (అ) 2,844 హత్యలు, 23, 138 దొంగతనాలు రిజిష్టరు అయ్యాయి.

(ఆ) పెరిగాయి.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:— అధ్యక్షా, 2,844 హత్యలు, 23,138 దొంగతనాలు జరిగాయి. హత్యలు జరిగిన దానిలో ఎంత మందికి, దొంగతనాలు చేసిన దానిలో ఎంత మందికి శిక్షలు పడ్డాయి? 8-40 ఉ.

శ్రీ ఎ. మాధవరెడ్డి:— ఈ ప్రశ్నను చాలా కాలం క్రితము నుండీ అడుగుతున్నారు. 1987-88వ సంవత్సరం వరకు 1,701 హత్యలు జరిగితే అందులో 1874 కు ఛార్జిషీట్ యివ్వడం జరిగింది. 205 మందికి శిక్ష పడడం జరిగింది. మిగతా వాళ్ళు ఇన్‌వెస్టిగేషన్‌లో అయితేనేమి, ట్రాయల్స్‌లో అయితే ఏమి వుండడం జరిగింది. 1988వ సంవత్సరంలో 1,073 హత్యలు జరిగితే 288 మందికి చార్జిషీట్ యివ్వడం జరిగింది. ఇవన్నీ కూడా కోర్టులో వున్నాయి. అదేగాకుండా 1987వ సంవత్సరంలో 28,522 దొంగతనాలు అందులో బందిపోటు దొంగతనాలు అయితేనేమి, దోపిడీలు అయితేనేమి, మామూలు దొంగతనాలు అయితే ఏమి, పశువుల దొంగతనాలు అయితే ఏమి అన్నీ కలిపి 28,522 జరిగాయి. అందులో 14,296 మందికి చార్జిషీట్ యివ్వడం జరిగింది. అందులో 7,286 మందికి శిక్ష వేయడం జరిగింది. 1988వ సంవత్సరంలో 25,238 కేసులు రిజిష్టర్ అయితే అందులో 13,847 మందికి చార్జిషీటు యివ్వడం జరిగింది. 4,902 మందికి శిక్ష వేయడం జరిగింది.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట):—ఇప్పుడు 2,844 మర్డర్స్‌లో రాజకీయ హత్యలు ఎన్ని వున్నాయి? పార్టీల వారీగా చంపబడ్డ వారు, చంపిన వాళ్ళ వివరాలు వుంటే యివ్వండి? అదే కాలంలో 1-1-1987 నుంచి 30-6-1988 వరకు చేసిన హత్యలు అంతకు క్రితము అదే కాలంలో జరిగిన వాటికన్నా ఎక్కువ అన్నారు. అదే కాలంలో జరిగినవి ఎన్ని?

శ్రీ ఎ. మాధవరెడ్డి:— హత్యలు వివిధ రకాలుగా వున్నాయి. 1987-88వ సంవత్సరంలో లాభం కొరకు చేసిన హత్యలు 124, 121. అదేగాకుండా కక్షలతో

చేసిన హత్యలు 55, 60. మర్డర్ డ్యూ టు సెక్సువల్ జలసీ చేసినవి 240. ఫ్యామిలీ డిస్‌ప్యూట్సుతోటి జరిగినవి 188, 68. మర్డర్ డ్యూ టు ఎక్స్‌ట్రిమిస్ట్ 54, 57.

(ముఖ్యమంత్రి తమ స్థానంలో ఫైల్సు చూసుకుంటూ, వ్రాసుకుంటూ వుండడం కనిపించినది.)

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి:—ఫైలులో సంతకాలు పెట్టడం భావ్యమా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:— అన్నీ వివరంగా చెబుతున్నాను.

Mr. Speaker :—Even the Prime Minister does the same thing in the House.

శ్రీ ఎ. మాధవరెడ్డి :— 1987 వ సంవత్సరంలో పొలిటికల్ మర్డర్స్ 87, 1988 వ సంవత్సరంలో 63 జరిగాయి. వేరే కారణాల వలన 1987 వ సంవత్సరంలో 1,078, 1988వ సంవత్సరంలో 1327 హత్యలు జరిగాయి. పొలిటికల్‌గా జరిగిన హత్యలలో ముఖ్యంగా ఏ పార్టీకి సంబంధించిన వారు అనేది మా దగ్గర ఏమీ వివరాలు లేవు. అన్ని పార్టీలకు సంబంధించినవారు 1987వ సంవత్సరంలో 87 మంది, 1988వ సంవత్సరంలో 63 మంది హత్య గావించ బడ్డారు.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి (పులివెందుల) :— ముఖ్యంగా రాజకీయమైన హత్యలు గడచిన 4, 5 సంవత్సరాలుగా విపరీతంగా పెరిగిపోతున్న విషయం వాస్తవమా ? ఈ హత్యల విషయంలో ఓంకార్ అడిగిన సప్లిమెంటరీలో పార్టీ వైజ్ బ్రేకప్ లేదన్నారు. అది చాలా అవసరం. ఎందుకంటే చాలా చోట్ల కాంగ్రెస్ పార్టీ వాళ్ళను నిరాయుధులను చేసి వారికి ఏ విధంగా కూడా సెల్ఫ్ డిఫెన్స్ లేకుండా వుండేటట్లు చేసి వారిని హత్య గావించే పరిస్థితులు చాలా చోట్ల ఈ రోజున చూస్తూ వున్నాము. మరి ఈ రోజు లేకపోయినా ఫ్యూచర్‌లో అయినా పార్టీ వైజ్ బ్రేకప్ హౌజ్‌లో పెడతారా ? 1982 వ సంవత్సరంలో రోజుకు సగటున ఒక మానభంగం జరిగితే 1988వ సంవత్సరములో రోజుకు సగటున 8 మానభంగాలు జరిగిన విషయం వాస్తవమా ? రామారావు గారు అధికారంలోకి రాకముందు 1982 వ సంవత్సరంలో ఆడపడుచులు అర్ధరాత్రి అమావాస్య రోజున ఏడు వారాల సొమ్ము వేసుకొని నడిబజారులో నడిచి పోతే కూడా ఏ విధమైన ఇబ్బందులు లేని పరిస్థితిని కల్పిస్తామని చెప్పిన మాట వాస్తవమా, కాదా ? మరి ఆ రోజు నుంచి ఈ రోజు వరకు ఆడపడుచుల మానభంగాల పరిస్థితి అయితే ఏమి, పోలీస్ స్టేషన్‌లలో మగవాళ్ళ లాకప్ మరణాలు అయితే ఏమి, వీటన్నిటి సంఖ్య పెరిగిన విషయం వాస్తవమువునా, కాదా ?

శ్రీ ఎ. మాధవరెడ్డి :— రాజకీయ హత్యల గురించి ఏ పార్టీ వాళ్ళు ఎంత అనేది నా దగ్గర వివరంగా లేదు. అవసరం అయితే టేబుల్ పైన వుంచడం జరుగుతుంది. మానభంగాల విషయానికి వచ్చినప్పుడు వారు సెపరేట్ ప్రశ్న వేసినట్లయితే వివరంగా సమాధానం చెప్పడం జరుగుతుంది.

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి):- హత్యలు, దోపిడీల సంఖ్య పెరగడమే గాక బహిరంగంగా నట్టనడి రాత్రి గాకుండా పట్టపగలు, తెల్లవారుజామున, తెల్లవారిన తరువాత కూడా మెయిన్ రోడ్డు మీద ధాన్యపు లారీలు సైతం బయటికి తీసుకపోయి అపహరించిన ముద్దాయిలు కానీ, లారీలు కాని ఏ ఒక్కటి కూడా దొరకకుండా, పట్టుబడకుండా, కేసులు రిజిష్టర్ చేయబడకుండా ఫిర్యాదులు మాత్రం అలాగే పెట్టుకొని ముద్దాయిలు దొరకలేదని పెండింగ్‌లో వున్న కేసులు ఎన్ని ?

శ్రీ ఎ. మాధవరెడ్డి :— అలాంటిది ఏమయినా వుంటే స్పెసిఫిక్‌గా మా దృష్టికి తీసుకురండి. కొన్ని లారీలలో కానీ, బస్సులలో కానీ డెయిటాట్స్ జరిగినవి వున్నాయి. గత సంవత్సరం లారీలలో 31 కేసులు జరిగినవి. వారిని పట్టుకోవడం జరిగింది. ఏవయినా పట్టుకోని కేసులు, బుక్ చేయని కేసులు వుంటే స్పెసిఫిక్‌గా మా దృష్టికి తీసుకవస్తే వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి. వెంకటపతి :— మనుష్యులు మినహా కేసు బుక్ చేశారు. ధాన్యం పోయింది. హత్య జరిగిందని, దొంగతనం జరిగిందని మాత్రం రిజిష్టర్ చేశారు. అది ఎవరు చేశారు; ఎక్కడ చేశారు అనేది లేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి :— ఏదయినా వుంటే గౌరవ సభ్యులు స్పెసిఫిక్‌గా చెబితే చర్య తీసుకొంటాము.

శ్రీ పి. వెంకటపతి :— వ్రాసి యిస్తాను. స్పెసిఫిక్‌గా అన్నారు కాబట్టి చెబుతున్నాను. వారం రోజుల క్రితము గుంటూరు, నరసరావుపేట రోడ్డు మీద పొనుగుపాడు వద్ద ధాన్యపు లారీలను సత్తెనపల్లి మీదుగా, అమరావతి మీదుగా మళ్ళించుకొని వస్తూ వుండగా యాక్సిడెంట్ అయి ఆ లారీ ధాన్యం అక్కడే పారవేసి దొంగలు పారిపోయారు. మరి ఆ కేసులో ఏమయినా ప్రయత్నం జరిగిందా ?

శ్రీ ఎ. మాధవరెడ్డి :— ఇన్‌ఫర్మేషన్ తెప్పిస్తాను.

డా. టి. కుతూహలమ్మ (వేపంజేరి):—1987వ సంవత్సరంలో రేప్ 8-50 ఉ.
కేసుల్లో ఎంతమంది స్త్రీలు ఇన్‌వాల్వ్ అయ్యారు. 1989లో ఎంతమంది అయ్యారు? అలాగే 1987లో ఎంతమంది స్త్రీలు మర్డర్ కాబడ్డారు? 1988లో ఎంతమంది మర్డరు కాబడ్డారు? దొంగతనాలు, దోపిడీలలో ఎన్నిచోట్ల దేవుళ్లను కూడా ఎత్తుకుపోయారు. రాష్ట్రం మొత్తంమీద ఎన్ని దేవాలయాలలో దేవుళ్లను ఎత్తుకుపోయారు? ఎన్ని కేసులు రిజిష్టరు చేశారు? ఎన్నిచోట్ల విగ్రహాలు దొరికాయి? ఎంతమందిని పట్టుకున్నారు?

శ్రీ ఎ. మాధవరెడ్డి:— వేలకొలది దొంగతనాలు జరుగుతూ ఉంటాయి. ఆ వివరాలు చెప్పడం కష్టం. దానికి సంబంధించిన మర్డర్స్ 1987లో 36, 1988లో 50, మర్డర్ డ్యూ టు సెక్సువల్ జెలసి 1987లో 24, 1988లో 40 కేసులు అని మనవిచేస్తున్నాను.

డా. అల్లాడి పి. రాజకుమార్:— ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పుడు మన రాష్ట్రంలో సంఖ్య ఎంత? వాటిని అరికట్టడానికి ప్రభుత్వ పరంగా ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

Mr. Speaker:—It is a hypothetical question.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):— కొన్ని రాష్ట్రాలతో పోల్చి చూడాలి What is the solution? Every year the crime rate is increasing. కేరళలో చాలాతక్కువ. ఇక్కడ రోజురోజుకు పెరుగుతున్నాయి వాటిని అరికట్టడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

Mr. Speaker:—Semiologists must speak. We must also have some responsibility. We cannot go on disproportionately compare the entire country and say how semiologists have arrived at those reasons.

Sri Ch. Vidyasagar Rao:—We have to apply our mind to this question. Simple figures are not sufficient.

Mr. Speaker:- Semiologists are answering this fundamental thing. As far as the Government agency....

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:— ముఖ్యమంత్రిగారు ఒక సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్రంలో వున్న అరాచక పరిస్థితి గురించి చర్చ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. Rate of crime is increasing. How to solve this; how to decrease-Government should take steps. కేరళలో తక్కువగా క్రైమ్స్ వున్నాయి. మన రాష్ట్రంలో ఎందుకు ఎక్కువ అవుతున్నాయి?

Mr. Speaker:—I will suggest to the Government, that is all. సడెన్‌గా అడిగితే ఎలా చెప్పగలరు?

Sri Ch. Vidyasagar Rao:—What are the steps the Government is taking? డిక్రీజ్ చేయటానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

డా. ఎం. వి. మైసూరారెడ్డి (కమలాపురం):— అధ్యక్షా, మీరు పార్టీ లీడర్స్‌కే అవకాశం ఇస్తే ఎలా? మాకు కూడా ఇవ్వండి.

Mr. Speaker:—I treat Mr. Mysoora Reddy as a floor leader and I never treated him as a Member.

Sri Ch. Vidyasagar Rao:—Please, a meeting be convened.

మిస్టర్ స్పీకర్:— హోమ్ మినిష్టరుగారూ, మీరు ప్రతిపక్షాల వారితో ఒక మీటింగ్ పెట్టి లా అండ్ ఆర్డర్ పొజిషన్ చర్చించండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి — ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ పెడతాను.

డా. ఎమ్. వి. మైసూరారెడ్డి:— మర్డర్స్, దోపిడీలు 1988లో ఎంత పర్సెంటు జరిగాయి. 1988 లో ఎంత పర్సెంటు జరిగాయో, ఏఏ ప్రాంతాలలో ఎక్కువ జరిగాయో చెప్పగలరా?

Mr. Speaker:–He has given everything.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి:– కేవలం జిల్లా పోలీసు యంత్రాంగం ఫెయిల్ అయినందువల్ల పర్సంటేజ్ పెరిగిందా ? జిల్లా పోలీస్ సూపరింటెండెంట్స్‌లో ఎంతమందిని ఎన్నిసార్లు ట్రాన్స్‌ఫర్ చేశారు ?

Mr. Speaker:—It is the prerogative of the Government. That question does not arise.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి:—మైత్రీ సదస్సులో మిత్రుల మీద తొలగించిన కేసులు ఎన్ని, శత్రువుల మీద పెట్టిన కేసులు ఎన్ని ?

Mr. Speaker:—You ask a separate question. That information he will not be having and it is not physically possible.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి:— ప్రజల సమస్యలను పరిష్కరించటానికి, శాంతి భద్రతలు కాపాడటానికి మైత్రీ సదస్సులు ఏర్పాటు చేశారు. అక్కడ జరిగిన చర్చల తరువాత మిత్రులపై తీసేసిన కేసులు ఎన్ని, శత్రువులపై ఎన్ని కేసులు ఎక్కువ చేశారు ?

మిస్టర్ స్పీకర్ :—మిత్రులు, శత్రువులు అనేది వుండదు. Let me give enough time to all the other questions also.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి (తాడిపత్రి):—మిత్రులు, శత్రువులు అని కాదు, ఎఫ్.ఐ.ఆర్.లో వున్న పేర్లలో ఎన్నిటిని తీసేశారు ? మంత్రిగారు సమాధానం చెప్పటానికి సిద్ధంగా వున్నారు, వారిని చెప్పనివ్వండి.

Mr. Speaker :—I am not concerned with that; whether he is right or not I am not concerned.

## శ్రీ విజయా విశాఖ డైరీలో నిధుల దుర్వినియోగం

115—

*10488—సర్వశ్రీ ఎస్. వి. చిన అప్పల నాయుడు (బొబ్బిలి), కె. రామ మోహనరావు (చీపురుపల్లి), ఎల్. బి. దుక్కు (శృంగవరపుకోట :—అటవీ, పశుసంవర్ధక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా: 9–00 ఉ.

(అ) శ్రీ విజయా విశాఖ డైరీలో లక్షలాది రూపాయల దుర్వినియోగం జరిగిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఈ విషయంలో విచారణ నిర్వహించిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) ఐనచో, అందుకు బాధ్యులైన వారిపై తీసుకొన్న చర్య ఏమి ?

అటవీ, పశు సంవర్ధక శాఖ మంత్రి (శ్రీ కె. సురేందర్ రెడ్డి):—

(అ) శ్రీ విజయ విశాఖ డెయిరీ యూనియను మేనేజిమెంటుపై కొన్ని ఆరోపణలు వచ్చాయి.

(ఆ) ఆ ఆరోపణల విషయంలో విచారణ జరపవలసిందిగా ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడు మేనేజింగు డైరెక్టరును కోరడం జరిగింది. విచారణ జరుగుతున్నది. విచారణలో కనుగొన్న అంశాలపై నివేదిక అందవలసి ఉంది.

(ఇ) విచారణ నివేదిక అందిన వెంటనే బాధ్యులైన వ్యక్తులపై తగు చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎస్. వి. చిన్న అప్పలనాయుడు:— అధ్యక్షా, ఈ ఎంక్వయిరీ వేసి సుమారు అయిదు నెలలు అయింది. ఇప్పటివరకు ఎంక్వయిరీ జాప్యం కావడానికి కారణాలు ఏమిటి? మాకు తెలిసిన యిన్ఫర్మేషను—ఎంక్వయిరీ క్లోజ్ చేశారని తెలుస్తున్నది. అలాంటిది ఏమైనా జరిగిందా? ఈ ఫ్రాడ్ అనేది పాల అమ్మకములో జరిగిందా, లేకపోతే మిషనరీ కొనుగోలులో జరిగిందా?

శ్రీ కె. సురేందర్ రెడ్డి:—విశాఖ డెయిరీ చైర్మన్ శ్రీ ఆడారి తులసీరావుపై ఈనాడు పేపరులో 2–5–1988 నాడు 'విశాఖ డెయిరీలో అవినీతి పొంగు' అనే అంశం ప్రచురించబడింది. అందులో అయిదు అంశాలు చెప్పడం జరిగింది. మొదటిది, ఆర్. టి. సి. సంస్థలో పేరలల్ గా ఒక మిల్క్ పార్లర్ తెరవడం జరిగింది, అది చైర్మన్ గారికి సంబంధించినటువంటి సాంబశివరావు అనే వ్యక్తికి యివ్వడం జరిగిందని చెప్పారు. అది వాస్తవం కాదు. వాస్తవానికి అది సాంబశివరావుగారికి యివ్వలేదు. శ్రీ శ్రీనివాసరావు అనే వ్యక్తికి అది ఇవ్వడం జరిగింది. వారు కూడ 2–8–1988 నాడు విరమించుకొని శ్రీమతి నాగమణి అనే మహిళకు యివ్వడం జరిగింది. దీనిలో చైర్మన్ గారికి ఎటువంటి సంబంధం లేదు. రెండవది, నాలుగు పాల బూత్ సెంటర్లు కేటాయించడం జరిగింది, వాటికి స్పెషల్ కన్సెషను యిచ్చి అధిక రేట్స్ కు అమ్మడానికి వారికి అనుమతి యివ్వడం జరిగిందని చెప్పారు. అది కూడా వాస్తవం కాదు. సిటిలో వున్న నాలుగు సెంటరు పాయింట్సును తీసుకొని పార్లర్స్ తెరిచి డిస్ట్రిబ్యూట్ చేయమని ఆదేశాలు యివ్వడం జరిగింది. అది కూడ జనరల్ మేనేజరు యిచ్చారు. చైర్మన్ గారికి ఎటువంటి సంబంధం లేదు. మూడవది, ఏవైతే లారీలు మిల్క్ ట్రాన్స్ పోర్ట్ చేస్తాయో వాటికి ఎక్సెస్ పేమెంటు చేశారు అని చెప్పడం జరిగింది. దాని మీద ఎంక్వయిరీ జరిపించడం అయింది. కొంత మంది అధికారుల నిర్లక్ష్యం వల్ల రు. 45,470/-ల ఎక్సెస్ పేమెంటు చేయడం జరిగింది. వెంటనే యాక్షను తీసుకొని మొత్తం ఎమౌంట్ ను రికవర్ చేయడం జరిగింది. బాధ్యులైన వారి మీద యాక్షను తీసుకోవాలని ఆర్డర్సు ఇవ్వడం జరిగింది. నాలుగవది, పాల సంచులకు సంబంధించిన ప్రీ–ప్యాక్ మిషన్ల కొనుగోలులో అవకతవకలు జరిగాయని చెప్పారు. అందులో ఏమీ జరుగలేదు. ఏదైతే టెండరు వుందో—విజయ దానికి—లక్షా 80 వేల రూపాయల డిఫరెన్సు వుంది. పని కూడ బాగా చేస్తుంది. వేరే రాష్ట్రములలో అన్ని కూడ ఆ కంపెనీకే ఆర్డరు యివ్వడం జరిగింది. సబ్ కమిటీ

వారి ఎప్రూవల్ తరువాత దానిని తీసుకోవడం జరిగింది. దీనిలో కూడ చైర్మన్ గారికి సంబంధం లేదు అయిదవ అంశము. క్రీమ్ సెపరేటర్స్ మిషన్స్ విషయం-ఇంతవరకే మనకు మూడు వున్నవి. చాలా పాతవి అయినవి. ఇంకొకటి కొత్తది కొనాలనే వుద్దేశముతో కొనడం జరిగింది. అన్ని రాష్ట్రాలు అదే కంపెనీకి యివ్వడం జరుగుతోంది. నాణ్యత గలది తీసుకోవడం జరిగింది. అది సబ్ కమిటీ ద్వారా ఎప్రూవ్ అయింది. దీనిలో కూడ చైర్మన్ గారికి ఎటువంటి సంబంధం లేదని చెప్పడం జరిగింది.

శ్రీ కె. రామమోహనరావు:—విజిలెన్సు ద్వారా ఎంక్వయిరీ జరిపించ గానికి మంత్రిగారు చర్య తీసుకుంటారా?

శ్రీ కె. సురేందర్ రెడ్డి:—విజిలెన్సు వారికి అప్పజెప్పడం జరిగింది. అక్కడి నుండి రిపోర్టు వచ్చిన తరువాత తక్షణమే చర్య తీసుకోవడం జరుగు తుంది.

శ్రీ ఎస్.వి. చిన్న అప్పలనాయుడు.—యం.డి. నుండి రిపోర్టు కాల్ ఫర్ చేశామన్నారు. ఇంతవరకు రిపోర్టు తెప్పించుకోక పోవడానికి కారణాలు ఏమిటి?

శ్రీ కె సురేందర్ రెడ్డి:—పది నెలల గ్యాప్‌లో ముగ్గురు యం.డి. లు చేంజ్ కావడం జరిగింది. ప్రస్తుతం వున్నటువంటి కోఆపరేటివ్ సబ్ రిజిస్ట్రారు ఎవరయితే యిన్‌చార్జిగా వున్నారో వారు యిచ్చారు-నాలుగు నెలలుగా మిల్క్ చిల్లింగ్ సెంటర్సులో ఎలక్షన్సు, యూనియన్ ఎలక్షన్సులో బిజీగా వుండి, డిశంబరులో యాక్షను తీసుకోవడం జరిగింది-దాని తరువాత రిపోర్టు వచ్చింది. అదే రిపోర్టు సబ్మిట్ చేయడం జరిగింది.

శ్రీ జి. ఎర్రినాయుడు (చోడవరం):— లారీ ట్రాన్స్‌పోర్ట్‌లో రు. 45,475-ల లాస్ వచ్చింది, అక్రమం జరిగిందని చెబుతున్నారు. ఇందులో నాన్ అఫిషియల్స్‌కు-పాత బోర్డు వారికి-ఏమయినా సంబంధంవుందా? ఎలక్షన్స్ అయిన తరువాత అక్కడి అధికారుల నిర్లక్ష్య వైఖరిని వ్యతిరేకిస్తూ, వారి అవినీతిని ప్రజలలో బహిర్గతం చేయడం వల్ల ఆ నాన్ అఫిషియల్స్ గురించి కొంత మంది పెద్దలను పెట్టుకొని మేనేజ్ చేసి పేపర్లో వేశారని నా వ్యక్తిగత అభిప్రాయము. రు. 45,475-లను ఎవరు దుర్వినియోగం చేశారు? రెండవది, క్రీమ్ సెపరేటర్సును కొన్నామన్నారు. సబ్‌కమిటీ ఎప్రూవల్ వుందని చెబు తున్నారు. అక్కడ మూడు పాత క్రీమ్ సెపరేటర్స్ వున్నవి. ఇప్పుడు కొన్న దానికి సబ్ కమిటీ ఎప్రూవ్ చేశారని చెప్పిన దానికి టెండర్సు పిలిచారా? కొత్తగా ఎలక్టు అయిన నాన్ అఫిషియల్స్ అక్కడ మేనేజ్‌మెంట్ చేస్తున్న అన్యాయాలను కొంత పైకి ఫోకస్ చేసి ప్రజలలో పెట్టడం కరెక్టు అవునా కాదా? అక్కడ, రైతుల నుండి ఎలక్టు అయిన వారు ఎప్పుడులేని విధంగా ఎలక్టు అయినారని గర్వంగా చెబుతున్నాను. నాన్ అఫిషియల్స్‌కు ఏమీ సంబంధం లేదని ఎక్కడ చూసినా సామాన్య రైతులు, జనం అనుకుంటున్నారు, అక్కడి యం.డి. పూర్తిగా మాయ చేశారని అనుకుంటున్నారు. ఇంతవరకు

ముఖ్యమంత్రి గారి దృష్టికి—అన్న గారి దృష్టికి—తెచ్చినప్పుడు విజిలెన్స్ ఎంక్వయిరీ వేయండి అన్నారు. దాని మీద వివరణ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. సురేందర్ రెడ్డి:— శ్రీ సి.హెచ్. నర్సింగరావు, గౌరవ అధ్యక్షుడు, విశాఖ డెయిరీ ఎంప్లాయిస్ యూనియన్ నుండి ఒక కంప్లెయింటు యివ్వడం జరిగింది. దానిపైన ఎంక్వయిరీ చేయడం జరిగింది. దీనికి సంబంధించి పూర్తిగా డెయిరీలో గల మార్కెటింగు విభాగం వారికి, జనరల్ మేనేజర్‌కు సంబంధం వుంది. చైర్మన్‌గారికి ఎటువంటి సంబంధం లేదు. వారి మీద తగిన చర్య తీసుకోవడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అంతేగాకుండా అది విజిలెన్సు వారి పరిశీలనలో వుంది. వారు పూర్తిగా దర్యాప్తు చేయగానే నిందితుల మీద తగిన చర్య తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

9.10 ఉ. శ్రీ పి. సాంబశివ రాజు (సత్తివాడ):— శ్రీ విజయా విశాఖ డైరీ అధ్యక్షులు పేరలల్‌గా 120 గేదెలతో ఒక డైరీని రన్ చేస్తున్న మాట వాస్తవం. వారిమీద అభియోగం ఉన్నప్పుడు పార్టీ అధిష్టాన వర్గం వారికి టికెట్ ఇచ్చి అభ్యర్థులుగా నిలబెట్టడానికిగల అంతర్యం ఏమిటో చెబుతారా?

శ్రీ కె. సురేందర్ రెడ్డి:— పేరలల్ డైరీని రన్ చేస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి రాలేదు. అటువంటి ఇన్ఫర్మేషను ఏదీ లేదు. అది ఏదైనా ఉంటే తగిన చర్య తీసుకుంటాము.

శ్రీ కె. హరీశ్వర రెడ్డి (పర్గి):—ఈ డైరీలో అవకతవకలు జరిగినట్లు పేపర్లలో వచ్చింది. ఈ శ్రీ విజయా విశాఖ డైరీ విషయంలో ముఖ్యమంత్రి గారు ఎంక్వయిరీ వేశారు. ఆ ఎంక్వయిరీ ఆఫీసరు ఎవరు? ఆ ఎంక్వయిరీ ఎప్పటికి పూర్తి అవుతుంది? దాని మీద స్పెసిఫిక్ ఎలిగేషన్సు ఉన్నాయి అందులో చైర్మన్‌గారి తప్పు లేదని మంత్రిగారు అంటున్నారు. అసలు ఆ ఎంక్వయిరీ ఎప్పటికి పూర్తి చేస్తారు?

శ్రీ కె. సురేందర్ రెడ్డి:— ఎంక్వయిరీ వేసిన మాట వాస్తవమే 15—10—1988 న విజిలెన్స్ వారికి హ్యాండోవర్ చేయడం జరిగింది. వారు రికార్డ్సు కూడా తీసుకొని పోవడం జరిగింది. విజిలెన్స్ రిపోర్టు వచ్చిన వెంటనే దానిమీద చర్య తీసుకోబడుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్):— అధ్యక్షా, తమరు గమనిస్తూ ఉంటారు. మంత్రిగారు పరస్పర విరుద్ధంగా చెబుతున్నారు. విచారణ పూర్తి కాలేదని అన్నారు. ఇంకా విచారణ జరుగుతున్నదని ముందు చెప్పారు తరువాత ఏ నేరం లేదని మంత్రిగారు తేల్చిపారవేసారు. 44 వేలు అధికంగా పే చేసింది తప్ప మిగిలింది ఏమీ లేదని చెప్పారు. అధికంగా పే చేసింది కూడా వసూలు చేసాము, అసలు దానితో తప్పు లేదని చెబుతున్నారు. రెండవ వైపు విచారణ జరుగుతున్నదని అంటున్నారు. అసలు ఏది నిజం? విచారణ పూర్తి కాకుండా నేరం ఏమి లేదని మంత్రిగారికి ఎట్లాగ తెలిసింది. 44 వేలు అధికంగా పే చేసారు, తిరిగి దానిని వసూలు చేసారని అంటున్నారు. అది నేరం అవునా కాదా? దాని మీద తీసుకున్న చర్య ఏమిటి?

శ్రీ కె. సురేందర్ రెడ్డి :— అందులో చైర్మన్‌గారు ఇన్‌వాల్వ్‌మెంటు లేదని చెప్పాను. అధికారుల ఇన్‌వాల్వ్‌మెంటు ఉంది. వారినుంచి రికవరీ చేయబడింది. వారిపైన చర్యలు తీసుకోవడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం ఈ కేసు విజిలెన్సు వారి విచారణలో ఉంది.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :—రికవరీ చేసిన తరువాత ఇంతవరకు మీరు ఏమి చర్య తీసుకున్నారు ?

శ్రీ కె. సురేందర్ రెడ్డి:—ఈ మధ్య వారిమీద డిపార్టుమెంటల్ యాక్షను తీసుకోమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. విజిలెన్సు వారి రిపోర్టు వచ్చిన తరువాత యాక్చువల్‌గా దానిలో ఎవరు ఉన్నారని తెలుస్తుంది అంతవరకు ఏ యాక్షను తీసుకొనడానికి వీలులేని పరిస్థితి ఉంది.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు (నర్సీపట్నం):—అధ్యక్షా, మంత్రిగారు వాస్తవాలు కప్పిపుచ్చుతున్నారు. కారణం ఏమిటంటే - ముఖ్యమంత్రిగారు దానిమీద ఎంక్వయిరీ వేసిన తరువాత ఇప్పటికి ముగ్గురు జి.ఎమ్.లను మార్చడం జరిగింది. ఎంక్వయిరీ ప్రారంభించిన తరువాత వారిని మార్చవలసిన అవసరం ఏమి వచ్చింది? అక్కడున్నటువంటి పాలకవర్గంవారి వాస్తవాలు బైటపడతాయనే ఉద్దేశంతో ఆ జి.ఎమ్.లను మార్చడం జరిగింది. ఇప్పటికైనా మంత్రిగారు విజిలెన్సు ఎంక్వయిరీవేసి వాస్తవాలు ప్రజల దృష్టికి తీసుకొనిరావలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. సురేందర్ రెడ్డి:-అడ్మినిస్ట్రేషనులో వారిని ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది తప్ప ముఖ్యమంత్రిగారు ఎంక్వయిరీ వేసిన తరువాత వారిని ట్రాన్స్‌ఫర్ చేయాలని చేయడం జరుగలేదు. ఎంక్వయిరీ విజిలెన్సు వారికి అప్పగించడం జరిగింది. ఎంక్వయిరీ పూర్తి కాలేదు, పూర్తి అయిన తరువాత చర్య తీసుకుంటామని నేను ఇంతకుముందే చెప్పడం జరిగింది.

శ్రీ ఎన్. విజయరామ రాజు (నాగూరు):. కొద్దికాలం క్రిందట 'ఈనాడు' న్యూస్ పేపరులో ఈ విషయం గురించి వచ్చింది. Chairman, Sri Vijaya Visakha Dairy కొన్ని లక్షల రూపాయలు దుర్వినియోగం చేశారని వచ్చింది. అప్పుడు ఆయనమీద ఎంక్వయిరీ వేసారు. విజిలెన్సు ఎంక్వయిరీ ఉండగా ఆయనకు మీరు టికెట్ ఇవ్వడంలోగల ఔచిత్యం ఏమిటి ? ఆయన 140 బర్రెలతో ఒక పేరలల్ డైరీ నడుపుతున్నాడు. మేము ఆ డైరీని కూడా చూపిస్తాము. మీరు ఇప్పటికైనా యాక్షను తీసుకుంటారా ? 140 బర్రెలతో ఆయన ఒక పేరలల్ డైరీని రన్ చేస్తున్నారు. ఆయన అది చేయకూడదు, ఆయన మీద ఎంక్వయిరీ చేయిస్తారా ?

మిస్టర్ స్పీకర్ :— డైరీ నడపుకొనడానికి ప్రతివారికి హక్కు ఉంది. మీరు కూడా 200 బర్రెలు పెట్టుకొని నడిపించుకోవచ్చు.

శ్రీ ఎన్. విజయరామ రాజు :— ఆయన దానికి చైర్మన్. Even the Chairman can have it. Anybody can have that. There is nothing like running a parallel dairy.

శ్రీ ఎస్. విజయరామ రాజు:— ఎన్నో అవకతవకలు ఉన్నాయి.

మిస్టరు స్పీకర్:— అవకతవకలు ఉంటే చెప్పండి.

శ్రీ ఎస్. విజయరామ రాజు:— ఎన్నో అవకతవకలు ఉన్నాయి. ఆయన మీద ఎంక్వయిరీ వేయడం జరిగింది. వేసిన తరువాత మళ్లీ మీరు ఆయనకు టికెట్ ఎందుకు ఇచ్చారు ?

Mr. Speaker:—Do not link up with this thing. పొలిటికల్ యాక్షనుకు దీనికి సంబంధం లేదు.

శ్రీ జి. ఎర్రునాయుడు:— ఆ డైరీ విషయం గురించి ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని వచ్చిన వెంటనే ఎంక్వయిరీ వేసారు. అక్కడ ఎలక్టు అయిన సర్పంచ్‌లు శ్రీ తులసీ రావు కావాలని ఏకగ్రీవంగా చెప్పడంవల్ల ఆయన అయ్యారు. అయినా అది మా పార్టీ అంతర్గత విషయం.

(ఇంటరప్షన్)

గొల్లవానితిప్పలో జరిగిన పడవ ప్రమాద బాధితులకు సహాయక చర్యలు

116—

*10666—సర్వశ్రీ ఎ. చిత్తరంజన్ (ఆచంట) పి. రామయ్య (నిడుమోలు), పి. వెంకటపతి, ఎన్. రాఘవరెడ్డి :—ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) 10–11–1988 వ పశ్చిమ గోదావరి జిల్లా, గొల్లవానితిప్పలో పడవ ప్రమాదం జరిగినదా; ఐనచో, అందుకు కారణాలేమి;

(ఆ) బాధితుల సహాయార్థం తీసికొన్న చర్యలేవి;

(ఇ) అట్టి ప్రమాదాలు పునరావృత్తం కాకుండా నివారించుటకు తీసికొన్న చర్యలేవి ?

ముఖ్యమంత్రి తరపున చిన్నతరహా సాగునీటి శాఖా మంత్రి (శ్రీ జి. నాగిరెడ్డి) :—(అ) యెనమదురు డ్రెయిన్ ఎడమ గట్టున 52.80 కిలోమీటరు వద్ద గొల్లవానితిప్ప (రామనాయనపురం) సమీపంలో 10-11-1988 తేదీ రాత్రి సుమారు 8—00 గంటలకు ఒక పడవ ప్రమాదం జరిగింది. రామనాయనపురం వైపు దాటడానికి యెనమదురు డ్రెయిన్ కుడిగట్టున గొల్లవానితిప్ప నుండి ఆ గ్రామస్థులు దాదాపు 70 మంది సరంగు లేనటువంటి ఒక నాటుపడవలో బయలుదేరారు. ఆ పడవలో 10 నుండి 12 మంది మాత్రమే ప్రయాణం చేయవచ్చు. ఆ పడవ (నావ) అడుగు భాగంలో తారు, వెన్నుదూలంవంటి లీక్ ప్రూఫ్ వస్తువులతో తగు ఏర్పాట్లు చేయలేదు. ఆ పడవలో ఎక్కవలసిన మంది కంటె ఎక్కువ మంది ఎక్కడంవల్ల నీరు పడవలోనికి ప్రవేశించి, ఒరిగిపోయింది. ఆ విధంగా పడవ ప్రమాదం జరిగింది.

(అ) పైన పేర్కొన్న పడవ ప్రమాదంలో మృతిచెందిన వారి దగ్గరి బంధువులు ఒక్కొక్కరికి రూ. 5,000/-లను ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియాగా ఇవ్వడం జరిగింది. ఇన్సూరెన్సు కంపెనీ వారు 3,000/- రూ. లు యివ్వడం జరిగింది. మొత్తం 8 వేల రూ.లు. వారికి వెంటనే సహాయం చేయడం జరిగింది.

(ఆ) భవిష్యత్తులో అలాంటి ప్రమాదాలు జరుగకుండా నివారించడానికి తగిన ఆదేశాలు జారీచేసే విషయాన్ని ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నది

శ్రీ ఎ. చిత్తరంజన్ :— అధ్యక్షా, ఎక్కవలసిన దానికన్నా ఎక్కువమంది ఎక్కడంవల్ల ఈ పడవ ప్రమాదం జరిగింది. గత రెండు సంవత్సరాల నుంచి గొల్లవానితిప్ప ప్రాంతంలో యిట్లాగ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆ ప్రమాదాలు నివారించాలంటే అక్కడ బ్రిడ్జి నిర్మాణం చేయవలసిన అవసరం వుంది. అందుచేత ఆ బ్రిడ్జి నిర్మాణం ఎప్పటిలోగా చేబడతారు ? ఈ బ్రిడ్జి నిర్మాణం చేబట్టేలోగా అక్కడ ప్రజల అవసరాలకు సరిపడే పడవలు పెంచడానికి ఆలోచన చేస్తారా ?

శ్రీ జి. నాగిరెడ్డి :— ఈ పడవను ఆ గ్రామస్థులు అన్‌అథరైజ్డుగా నడుపుకొంటున్నారు. ధాన్యాన్ని ఆ ప్రక్క గట్టు నుంచి ఈ ప్రక్క గట్టుకు, ఈ ప్రక్క గట్టునుంచి ఆ ప్రక్క గట్టుకు చేరవేయడానికి దానిని నడుపుకొంటున్నారు. ఆ పడవలో 10 మంది కన్నా ఎక్కువ ఎక్కడానికి వీలులేదు దానిలో 70 మంది ఎక్కడం నిజంగా వారి స్వయంకృతం. అక్కడ బ్రిడ్జి కట్టే విషయం ప్రభుత్వం ఆలోచిస్తుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఇలాంటి ప్రమాదాలు ప్రభుత్వ దృష్టికి వచ్చినప్పుడు తగిన కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాము అంటూ ఉంటారు. ఇప్పుడు కూడా ఆలోచిస్తున్నాము - భవిష్యత్తులో అలాంటి ప్రమాదాలు జరుగకుండా నివారించడానికి తగిన ఆదేశాలు జారీ చేసే విషయాన్ని ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నది అని చెపుతున్నారు. సంవత్సరాల తరబడి పరిశీలన జరిపితే ఎలా ? గ్రామస్తులు ప్రయాణం చేసిన పడవ ప్రభుత్వం అనుమతించనిది అని అంటున్నారు. గ్రామస్తులు అనుమతి లేని పడవల్లో పోతారని ప్రభుత్వం ఎందుకు గుర్తించలేదు ? ఇటువంటి ప్రమాదం ఉన్నచోట్ల ప్రభుత్వమే పడవలు నడపడానికి పూనుకుంటుందా ? 9-20 ఉదయం

శ్రీ జి. నాగిరెడ్డి :— ఈ ప్రమాదం జరిగిన వెంటనే ఆ జిల్లా ఇన్‌చార్జి మంత్రి రామచంద్రరాజుగారు ప్రమాద స్థలాన్ని దర్శించడం జరిగింది. ముఖ్యమంత్రిగారు కూడా వెంటనే సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ఈ క్రింది విషయాలు వెంటనే చెప్పవలసిందిగా ఆదేశించడం జరిగింది. అథరైజ్డ్ ఫెర్రీస్ అన్నీ ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకుని అవి స్టాండర్డ్సు కలిగి వుంటేనే నడపడానికి అనుమతించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.. ఫెర్రీస్ నడిపేందుకు పడవలను తనిఖీ చేసి అవి సరైనవిగా ఉంటేనే వాటికి లైసెన్సులు జారీ చేయడం జరుగుతుంది. ఇటువంటి ఘోర ప్రమాదాలకు ఎవరు బాధ్యులవుతే వారిని తీవ్రంగా శిక్షించడానికి ఏర్పాట్లు చేస్తున్నాము.